**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.20.11.2018.**

# ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి క్రొత్త హంగులు సమకూర్చిన సుజికీ మోటారు సైకిళ్ళను ప్రారంభించిన నగర పోలీస్ కమీషనర్ గారు

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలో ట్రాఫిక్ క్రమబద్దీకరణ, వివిధ ట్రాఫిక్ సమస్యలు పరిష్కారం మరియు రోడ్డు ప్రమాదాల నియంత్రణ కోసం పోలీస్ కమీషనర్ గారి ఆదేశాల మేరకు పలు సంస్థాగతమైన చర్యలు తీసుకుని అమలు చేయడం జరుగుతోంది. ఈ నేపథ్యంలో సుజికీ మోటార్ సైకిల్స్ ఆఫ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వారు విజయవాడ నగర పోలీస్ శాఖకు వివిధ వినూత్న హంగులు సమకూర్చిన 5 సుజికీ మోటారు సైకిళ్ళను బహుకరించగా వాటిని ది.20.11.2018న పోలీస్ కమీషనర్ శ్రీ సి.హెచ్.ద్వారకా తిరుమలరావు ఐపిఎస్ గారు పైలట్ ప్రాజెక్టుగా లాంచనంగా ప్రారంభించారు. పోలీస్ కమీషనర్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సుజికీ మోటారు సైకిళ్ళను బహకరించి నగర పోలీస్ శాఖకు తోడ్పాటు నందించిన వరుణ్ గ్రూప్ ఈ.డి. శ్రీ వినోద్‌కుమార్, పద్మజా సుజికీ సి.ఈ.ఓ. శ్రీమతి అనురాధ, ఏరియా మేనేజర్ శ్రీ పునీత్ మరియు సేల్స్ మేనేజర్ శ్రీ ప్రసాద్‌లకు కృతజ్ఞతలు తెలియజేసి వారిని పోలీస్ కమీషనర్ గారు అభినందించడం జరిగింది.

ట్రాఫిక్‌కు సంబంధించి పబ్లిక్ అడ్రసింగ్ సిస్టం ద్వారా ప్రజలకు అవగహన కలిగించేందుకు ఉపయోగించే మైక్‌తో పాటు సైరన్, ఎమర్జెన్సీ లైట్, కంట్రోల్ బాక్స్, పవర్ బ్యాంక్, చార్జింగ్ తదితర వివిధ సధుపాయాలు ఏర్పాటు చేసిన ఈ సుజికీ మోటారు సైకిళ్ళు విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలో సంచరిస్తూ ట్రాఫిక్‌ను పరిస్థితులను పర్యవేక్షించడం, నగరంలో ట్రాఫిక్‌కు సంబంధించి ఉత్పన్నమయ్యే వివిధ సమస్యలను పరిష్కరించడం అలాగే ట్రాఫిక్ పరంగా పబ్లిక్ అడ్రసింగ్ సిస్టం ద్వారా ప్రజలకు అవగాహన కలిగించడం మరియు అప్రమత్తం చేయడం జరుగుతుంది.

కార్యక్రమంలో విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ సి.హెచ్.ద్వారకా తిరుమలరావు ఐపిఎస్, ట్రాఫిక్ డిసిపి శ్రీ వై.రవిశంకర్ రెడ్డి, ట్రాఫిక్ ఏ.సి.పి.లు శ్రీ డి.శ్రావణ్ కుమార్, శ్రీ శివరామ రెడ్డి, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ శ్రీ వి.సుబ్బరాజు మరియు వరుణ్ గ్రూప్ ఈ.డి. శ్రీ వినోద్‌కుమార్, పద్మజా సుజికీ సి.ఈ.ఓ. శ్రీమతి అనురాధ, ఏరియా మేనేజర్ శ్రీ పునీత్, సేల్స్ మేనేజర్ శ్రీ ప్రసాద్ మరియు ట్రాఫిక్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

--xx--